# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 10.09.2025 | 24 క్యారెట్లు 11,030.00 | కిలో వెండి 1,39,900 | 29 °C | సంపుటి:3 | సంచిక:253

www.vishalabharati.com


## నిర్మలా సీతారామన్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



2 లో

# భారత 15వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్



2 లో

- ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్
- సుదర్శన్ రెడ్డిపై152 ఓట్ల తేడాతో విజయం
- 781 ఓట్లకు గానూ 767 మంది పాల్గొన్నారు
- ఓటింగ్‌కు దూరంగా బిజు జనతాదళ్, బీఆర్ఎస్
- మొత్తం 98.2 శాతం ఓటింగ్ నమోదైంది
- 15 ఓట్లు చెల్లనివిగా గుర్తించినట్లు తెలిపారు
- రాజ్యసభలో 239, లోక్‌సభలో 542
- - సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి
- - రాధాకృష్ణన్ మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
తదుపరి ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే బలపరిచిన అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. ఇండియా కూటమి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డిపై ఆయన 152 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం 781 ఓట్లకు గానూ.. 767 మంది సభ్యులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో బిజు జనతాదళ్, భారత రాష్ట్ర సమితి, అకాలీదళ్‌లు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. మొత్తం 98.2 శాతం ఓటింగ్ నమోదైనట్లు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన రాజ్యసభ సెక్రెటరీ జనరల్ పీసీ మోదీ వెల్లడించారు. ఈ ఎన్నికల్లో ఓ పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదయ్యింది. అయితే, దీనిని వరిగణనలోకి తీసుకోలేదని ఆయన అన్నారు. అంతేకాదు, 15 ఓట్లు చెల్లనివిగా గుర్తించినట్లు తెలిపారు.

# గ్రూప్ 1 ఫలితాలు రద్దు




- గ్రూప్-1 మెయిన్స్‌పై కీలక తీర్పు
- జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ రద్దు
- తిరిగి మూల్యాంకనం చేయాలి
- 8 నెలల్లోపు ఈ ప్రక్రియను పూర్తి
- అర్హత సాధించిన వారికి మెయిన్స్
- 563 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
- పరీక్షల నిర్వహణలో లోపం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
తెలంగాణ గ్రూప్%-%1 మెయిన్స్ పరీక్షల నిర్వహణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. గ్రూప్ 1 మెయిన్స్‌కు సంబంధించి గతంలో జారీ చేసిన మార్కులను, జనరల్ ర్యాకింగ్ లిస్ట్‌ను రద్దు చేసింది. మెయిన్స్‌కు హాజరైన అభ్యర్థులందరి సమాధాన పత్రాలను నిబంధనల ప్రకారం తిరిగి మూల్యాంకనం చేయాలని, దాని ఆధారంగానే ఫలితాలను ప్రకటించాలని తెలిపింది. 8 నెలల్లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొంది. లేనిపక్షంలో ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారందరికీ మళ్ళీ మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని ఆదేశాలు ఇస్తామని తెలిపింది.

2 లో

## ఏపీలో అభివృద్ధి పరుగులు: మల్లారెడ్డి

- తిరుమల శ్రీవారి సన్నిధిలో మల్లారెడ్డి
- పుట్టినరోజు సందర్భంగా దర్శనం
- సీఎం చంద్రబాబుపై ప్రశంసలు
- ఏపీలో అభివృద్ధి పరుగులు
- కేంద్రం లక్షల కోట్లు నిధులు
- కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రగతి
- రియల్ ఎస్టేట్‌పై ఆందోళన

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రశంసలు కురిపించారు. చంద్రబాబు పాలనలో ఏపీలో అభివృద్ధి పరుగులు పెడుతోందని అన్నారు.

2 లో



## కేసీఆర్ అజెండానే మా అజెండా!



విశాలభారతి, స్టేట్ బ్యూరో:
'తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారు ఉపరాష్ట్రపతిగా గెలవాలి. పార్టీలకు అతీతంగా ఆయనకు మద్దతు తెలుపాలి. ఎన్నికల కమిషనర్‌గా శేషన్ ఏ విధంగా పదవికి వన్నె తెచ్చారో...సుదర్శన్ రెడ్డి కూడా ఉపరాష్ట్రపతి పదవికి అలా వన్నె తెస్తారని భావిస్తున్నా.'అని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. హైదరాబాద్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కాళోజీ జయంతి, చాకలి ఐలమ్మ

- కాళోజీ జయంతి, చాకలి ఐలమ్మ వర్ధంతి
- కార్యక్రమంలో పాల్గొన్న కవిత
- సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతిగా గెలవాలి
- పార్టీలకు అతీతంగా మద్దతు
- బతుకంతా తెలంగాణదని అన్నారు
- మహిళ ఏదైనా సాధించవచ్చు
- వీర వనిత చాకలి ఐలమ్మ
- వీరత్వం తెలంగాణ రక్తంలో ఉంది

మిగతా 3 లో

## ఎస్ఎల్‌బీసీ ప్రపంచంలోనే అతిపెద్ద టన్నెల్

- ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమావేశం
- హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- ప్రాజెక్టులు వేగంగా పూర్తి
- ఎస్ఎల్‌బీసీ అతిపెద్ద సొరంగం
- రాజశేఖర్ రెడ్డిని ఒప్పించాను
- గ్రావిటీ ద్వారా కృష్ణా జలాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షించడానికి జలసౌధలో రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరై సమావేశం నిర్వహించారు. మార్కెట్‌కు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి కావడం జిల్లాకి సానుకూలంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. మంత్రి కోమటి రేప్ వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా



మిగతా 2 లో

## ఫార్ములా ఈ రేస్‌పై ఏసీబీ దూకుడు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:
ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో మంగళవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. ఫార్ములా ఈ - కార్ రేస్ కేసుకు సంబంధించిన నివేదికను అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) అధికారులు మంగళవారం తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఏసీబీ అధికారులు ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ

- ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు
- కీలక పరిణామం చోటుచేసుకుంది
- ప్రభుత్వానికి ఏసీబీ నివేదిక
- ప్రాసిక్యూషన్ అనుమతి కోరారు
- కేటీఆర్‌ను రెండుసార్లు విచారణ
- రూల్స్‌కు విరుద్ధంగా చెల్లింపులు
- రాజశేఖర్ రెడ్డిని ఒప్పించాను
- గ్రావిటీ ద్వారా కృష్ణా జలాలు

మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
10.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## భౌతికదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**దేవరుప్పుల, విశాలభారతి:**
దేవరుప్పుల మండలం,కడవెండి గ్రామానికి చెందిన భాషిపాక సోమయ్య ఎల్ఐసి (59)నిన్న సాయంత్రం అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి భౌతికదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్.వారి వెంట దేవరుప్పుల మండల బిఆర్ఎస్ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులున్నారు.

# భారత 15వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్



రాజ్యసభలో 239 (6 ఖాళీలు), లోక్‌సభలో 542 (543కి గానూ ఒకటి ఖాళీ) కలిసి 781 ఓట్లు ఉండగా.. 12 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయని ఆర్వో తెలిపారు. సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. దీంతో ఎన్డీయే అభ్యర్థి 152 ఓట్ల తేడాతో విజయం సాధించినట్టు ప్రకటించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి లెక్కింపు ప్రారంభించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే అభ్యర్థిని విజయం ఖరారైంది. ఇక, సీక్రెట్ బ్యాలెట్ తరహాలోనే ఓటింగ్ జరగడంతో ఎన్నికల్లో పార్టీలు జారీచేసే విప్ చెల్లుబాటు కాదని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఎంపీలు ఆత్మప్రబోధానుసారమే ఓటు వేసే అవకాశం ఉండటంతో క్రాస్ ఓటింగ్ జరుగుతుందేమోనని భావించారు. కానీ, అలాంటిదేమీ జరగలేదు.

ఇక, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి అనుచరుడిగా గుర్తింపు పొందిన సీపీ రాధాకృష్ణన్ స్వస్థలం తమిళనాడు. ఆయన తొలిసారి 1998 పార్లమెంట్ ఎన్నికల్లో తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. తర్వాత 1999 ఎన్నికల్లో అదే సీటు నుంచి విజయం సాధించారు. పార్లమెంట్ టెక్స్‌టైల్స్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా కొనసాగుతున్నారు.

వచ్చే నవంబరులో బిహార్, 2026 ఏడాది మార్చి–ఏప్రిల్‌లో తమిళనాడు, బెంగాల్, త్రిపుర, కేరళ అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు తమ ఐక్యతను చాటుకోడానికే అభ్యర్థిని రంగంలోకి దింపాయి. అధికార ఎన్డీయే అభ్యర్థే విజయం సాధిస్తారని తెలిసినా.. బీజేపీ ఏకపక్ష వైఖరిని వ్యతిరేకించడమే తన ఉద్దేశమని, అందుకే రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించామని ఇండియా కూటమి పేర్కొంది.

రాధాకృష్ణన్ జూలై 31, 2024 నుంచి మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. అంతకు ముందు దాదాపు ఒకటిన్నర సంవత్సరాలు జారకండ్ గవర్నర్‌గా కూడా పనిచేశారు. ఆయన ఓబీసీ గౌండర్ కులానికి చెందినవారు. తమిళనాడులో బీజేపీకి అతిపెద్ద మిత్రపక్షమైన ఏఐఏడీఎంకేకు ఈ కుల ఓటర్లు మద్దతు ఇస్తారని భావిస్తుంటారు. ఏఐఏడీఎంకే అధిపతి, మాజీ ముఖ్యమంత్రి ఇ. పళనిస్వామి కూడా ఇదే కులానికి చెందినవారు. సాధారణ ఎన్నికలకు ఒక సంవత్సరం ముందు ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తిని ఎంపిక చేయడం, ఉత్తరాదిన రాజకీయాలను ప్రభావితం చేసే 'మండల్ పాలిటిక్స్'తో పాటు బీజేపీ అనుసరిస్తున్న 'ఇన్‌క్లూజివ్ హిందుత్వ' విధానానికి ఇది ఊతం ఇస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

# 45 సంవత్సరాల గృహిణి అదృశ్యం



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
రాజీవ్ గృహకల్ప కుంట్లూరు కు చెందిన పబ్బతి అనిత అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజీవ్ గృహ కల్ప కుంట్లూర్ నాగోల్ ఇంటి నెంబర్ 21/8 పబ్బతి అనిత భర్త శంకర్ (45) కలిగిన గృహిణి వృత్తిరీత్యా కూరగాయల వ్యాపారం చేసేవారని తేదీ 5 /9/ 2025 న రాత్రి 9 గంటల ప్రాంతంలో తన భర్త శంకర్ తో చిన్న చిన్న విషయాలకు గొడవ పడి ఇంటి నుండి బయటకు వెళ్లిపోవడం జరిగిందని తెలిపారు, అప్పటినుండి అనిత ఇంటికి తిరిగి రాకపోవడంతో పరిసర ప్రాంతాలలో వెతకడం బందు మిత్రుల వద్ద విచారించగా ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో ఆమె ఆచూకీ కొరకు నాగోల్ పోలీస్ స్టేషన్ నందు పబ్బతి విగ్నేష్ తండ్రి శంకర్(28) ఫిర్యాదు చేయడం జరిగింది, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇనిస్పెక్టర్ మహమ్మద్ మాఖ్బోల్ జానీ తెలిపారు, తప్పిపోయిన మహిళ వివరాలు పబ్బతి అనిత( 45 ) ఎత్తు 4.5 కాంప్లెక్సాన్ ఫెయిర్ దుస్తులు బ్లౌజ్ తో నలుపు రంగు చీర ఉన్నట్లు ఫిర్యాదుదారుడు తెలిపారు, వారి ఫిర్యాదు మేరకు కేసు నెంబర్ 656/2025 యు/హెచ్ లో కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొరకు ఏ జంగయ్య ఏఎస్ఐ కి అప్పగించారు.

# ఫార్ములా ఈ రేస్‌పై ఏసీబీ దూకుడు



(మొదటి పేజీ తరువాయి)
అధికారులు రెండుసార్లు విచారించారు. అలాగే ఐఏఎస్ ఆఫీసర్ అరవింద్‌ను మూడుసార్లు ప్రశ్నించారు. తాజాగా నివేదిక సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే కేటీఆర్ , అరవింద్ కుమార్‌పై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు గతేడాది డిసెంబర్ నెలలో ఫార్ములా ఈ – కార్ రేస్ కేసులో కేటీఆర్ మీద ఏసీబీ కేసు నమోదైంది. ఫార్ములా ఈ – కార్ రేస్ కోసం రూల్స్‌కు విరుద్ధంగా విదేశీ కంపెనీకి డబ్బులు చెల్లించారని మున్సిపల్ శాఖ కార్యదర్శి ఫిర్యాదుతో ఈ కేసు నమోదైంది. దీని వలన ప్రభుత్వానికి రూ.54.88 కోట్లు నష్టం కలిగిందని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఈ కేసులో ఏ1గా పేర్కొంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. అలాగే అప్పటి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్‌ను ఏ2గా చేర్చారు. హెచ్ఎండిఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఏ3గా ఉన్నారు.

ఫార్ములా– ఈ కార్ రేసు నిర్వహణ కోసం యూకేకు చెందిన ఫార్ములా–ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ పురపాలకశాఖ 2022 అక్టోబరు 25న ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం కార్ రేస్ నిర్వహణకు అయ్యే ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ భరించాలి. అలాగే కార్ రేసు నిర్వహణకు వీలుగా తెలంగాణ పురపాలక శాఖ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి. అందులో భాగంగా 2023 ఫిబ్రవరి 11 జరిగిన రేస్ కోసం తెలంగాణ పురపాలక శాఖ తరుపున హెచ్ఎండీఏ రూ.12 కోట్లు ఖర్చు చేసింది. రేసు నిర్వహణ ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ భరించింది.

అయితే ఆ తర్వాతి కాలంలో ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థకు, స్పాన్సర్ అయిన ఏస్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మధ్య విభేదాలు తలెత్తాయి. దీంతో ఈ ఒప్పందం నుంచి ఏస్ నెక్స్ట్ జెన్ తప్పుకుంది. దీంతో ఈ రేస్‌కు ప్రమోటర్‌గా, హోస్ట్‌సిటీగా హెచ్ఎండీఏనే వ్యవహరించాలని ప్రతిపాదించారు. దీనికి అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదం తెలిపారు. ఇక రుసుములు, పన్నుల కింద రూ.110 కోట్లతో పాటుగా రేస్ నిర్వహించాలంటే అవసరమయ్యే పనుల కోసం మరో రూ.50 కోట్లు మంజూరు చేశారు.

ఈ క్రమంలోనే 2023 అక్టోబరు 3వ తేదీన మొదటి వాయిదా, అక్టోబరు 11వ తేదీన రెండో వాయిదా సొమ్ము చెల్లించేలా అప్పటి హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్‌రెడ్డి ప్రొసీడింగ్స్ జారీ చేశారు. దీంతో 2023 అక్టోబరు 11న హిమాయత్‌నగర్ ఐవోబీ బ్యాంకు నుంచి యూకేలోని ఎఫ్ఈవో ఖాతాకు డబ్బులు బదిలీ అయ్యాయి. అయితే విదేశీ మారక ద్రవ్యం చెల్లింపుల కోసం.. రెగ్యులేటరీ అథారిటీల నుంచి అనుమతి తీసుకోకపోవటంతో పాటుగా ఆర్థికశాఖ అనుమతి లేకుండా చెల్లింపులు చేశారంటూ ఫిర్యాదు చేశారు.

# గ్రూప్ 1 ఫలితాలు రద్దు




తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 563 పోస్టుల భర్తీకి గ్రూప్ 1 నోటిఫికేషన్ జారీ చేసింది. గతేడాది అక్టోబర్‌లో మెయిన్స్ పరీక్షలు నిర్వహించి... ఈ ఏడాది మార్చిలో ఫలితాలను వెల్లడించింది.ఆ తర్వాత గ్రూప్–1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ప్రాథమిక జాబితాను విడుదల చేసి, ధ్రువ పత్రాల పరిశీలన చేపట్టింది. అయితే గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల నిర్వహణను సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్–1 మెయిన్స్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు.

అందువల్ల పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ పలువురు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశారు.

ఇందుకు సంబంధించిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర్ రావు విచారణ జరిపారు. సుదీర్ఘ విచారణ సందర్భంగా... గ్రూప్–1 నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ రాజేశ్వరరావు స్టే విధించారు. తాము తుది తీర్పు ప్రకటించేవరకు నియామక పత్రాలు జారీ చేయవద్దని టీజీపీఎస్సీకి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన విచారణలో పిటిషనర్ల తరపున హాజరైన సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ... పరీక్షా ప్రక్రియ అస్తవ్యస్తంగా జరిగిందని, అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. బయోమెట్రిక్ వెరిఫికేషన్ సరిగ్గా అమలు చేయలేదని పేర్కొన్నారు. అభ్యర్థులకు ప్రిలిమ్స్, మెయిన్స్ వేర్వేరుగా హాల్ టికెట్ల నంబర్‌ల జారీ చేశారని... గ్రూప్–1 నోటిఫికేషన్‌లో ప్రిలిమ్స్‌కు, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్లు జారీ చేస్తామని ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. కొంత మందికి లబ్ధి చేకూర్చడానికే మెయిన్స్‌కు హాల్‌టికెట్ నంబర్లు వేరుగా ఇచ్చారని ఆరోపించారు. యూపీపీఎస్సీ పరీక్షలకు లక్షల మంది హాజరైనా ఒకే హాల్ టికెట్ జారీ చేస్తుందని చెప్పారు. పరీక్షలకు హాజరైన అభ్యర్థుల సంఖ్యను ప్రకటించడంలో టీజీపీఎస్సీ వేర్వురు సంఖ్యను ప్రకటించడం అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తుందని చెప్పారు.

మరోవైపు ఇందులో ఎలాంటి వాస్తవం లేదని టీజీపీఎస్సీ తరపున లాయర్లు వాదించారు. కేవలం అపోహలతో మాత్రమే పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని పక్షాల వాదనలు విన్న తర్వాత జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు జూలై 7న ఆదేశాలను రిజర్వ్ చేశారు. ఈ క్రమంలోనే గ్రూప్ 1 నియామక ప్రక్రియ హోల్డ్‌లో పడిపోయింది. తాజాగా మంగళవారం ఇందుకు సంబంధించిన తీర్పును వెలువరించారు.

## ఎస్ఎల్‌బీసీ ప్రపంచంలోనే అతిపెద్ద టన్నెల్

(మొదటి పేజీ తరువాయి)
2005లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి ఎస్ఎల్‌బీసీ సొరంగానికి శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రపంచంలోనే అతిపెద్ద ఇరిగేషన్ టన్నెల్ అని మంత్రి వివరించారు. ఈ సొరంగం పూర్తి అయిన తరువాత కృష్ణా నదీ జలాలను గ్రావిటీ ద్వారా తీసుకోవచ్చని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పదేళ్లపాటు రాజకీయ కారణాలతో పక్కన పెట్టారని మంత్రి అన్నారు. 2027 నాటికి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి , ఇరిగేషన్ మంత్రి ప్రతిజ్ఞ చేశారని వారు తెలిపారు. సాగర్ బ్యాక్ వాటర్ లైన్‌లను పూర్తిగా ఉపయోగించడానికి టెండరింగ్ చేసినందుకు రైతులకు ఇరిగేషన్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నార్కట్ పల్లి మండలం ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో బ్రాహ్మణ వెల్లెం ప్రాజెక్ట్ చేపట్టడం ప్రారంభించామని మంత్రి తెలిపారు. రిటైర్డ్ ఇంజనీర్లతో పలు చర్చల తర్వాత రిజర్వాయర్ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంగా ఏర్పాట్లు చేసారు. అలాగే, ఉదయ సముద్రం డ్రింకింగ్ వాటర్ స్థాయిని మెయింటైన్ చేస్తూ, బ్రాహ్మణ వెల్లెం ప్రాంతానికి రెగ్యులర్‌గా నీరు పంపించడం కీలకం అని చెప్పారు. రాష్ట్రంలో వర్షాలు అయినప్పటికీ, నల్గొండ జిల్లాలో కట్టంగూరు, మునుగోడు, నార్కట్ పల్లిలో వర్షపాతం తక్కువగా ఉండటంతో డ్రింకింగ్ వాటర్ సమస్యలు ఎదుర్కోవాల్సి ఉందని తెలిపారు. రైతులు పంటలకు సాగునీరు కోసం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, పంపులు సిద్ధంగా ఉన్నందున అధికారుల నుండి నేరుగా నీరు పంపించి, రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించాల్సిందని అన్నారు.

అప్రోచ్ కెనాల్స్ పూర్తి చేసి దిగువన చెరువులు నింపడం, కొత్త ఆయకట్టు సృష్టించడం వంటి చర్యలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని మంత్రి వివరించారు. బ్రాహ్మణ వెల్లెం ప్రాజెక్ట్ కోసం రివైజ్డ్ టెండర్లు ఇంకా వేయకపోయినప్పటికీ, పైప్ లైన్ కోసం వ్యక్తిగతంగా 30 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అన్ని ఉమ్మడి జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే సుమారు 3,000 కోట్ల రూపాయల అవసరం ఉందని, అందులో 10 శాతం నిధులు బ్రాహ్మణ వెల్లెం ప్రాజెక్ట్ కోసం కేటాయించాల్సిందని మంత్రి సూచించారు.

## నిర్మలా సీతారామన్‌తో
# సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- తెలంగాణ విద్యా రంగంలో సమూలమార్పులు
- తాము చేస్తున్న కృషికి మద్దతు ఇవ్వాలి
- మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం రేవంత్ రెడ్డి
- యంగ్ ఇండియా మోడల్ స్కూళ్లకు ఆర్థికసాయం
- నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదల్న
- ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు
- స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలన్న సంకల్పంతో 105 నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా మోడల్ స్కూళ్లకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వివిధ పథకాల పేరుతో గత ప్రభుత్వం ఇష్టా రీతిగా అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయని.. ఆ అప్పుల రీ స్ట్రక్చరింగ్ కు అనుమతి ఇవ్వాలని కోరారు. తెలంగాణలో విద్యాభివృద్ధికి అండగా నిలవాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

తెలంగాణ విద్యా రంగంలో సమూలమార్పులు తేవడానికి తాము చేస్తున్న కృషికి మద్దతు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో నార్త్ బ్లాక్‌లోని ఆమె కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు.

రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు సీఎం తెలిపారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని అన్నారు. మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు.

అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

## ఏపీలో అభివృద్ధి పరుగులు: మల్లారెడ్డి

దీనికి తోడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఏపీకి లక్షల కోట్లు నిధులను కేటాయిస్తున్నారని చెప్పారు. తన పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు.

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో దేశంలో మరెక్కడా లేని విధంగా హైదరాబాద్‌ను అభివృద్ధి జరిగిందన్నారు. అప్పటి ఐటీ మంత్రి కేటీఆర్ కృషి ఫలితంగా అనేక మల్టీ నేషనల్ కంపెనీలు నగరానికి వచ్చాయని మల్లారెడ్డి గుర్తు చేసుకున్నారు. అయితే ప్రస్తుతం తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం పరిస్థితి ఏ మాత్రం బాగాలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఆస్తులు అమ్ముకొని హైదరాబాద్‌లో స్థిరపడగా.. ఇప్పుడు పరిస్థితి తలకిందులైందని చెప్పారు. తెలంగాణ ప్రజలు ఏపీలో ఆస్తులు కొనుగోలు చేసి వ్యాపారాలు చేస్తున్నారని వెల్లడించారు.

తెలంగాణలో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తేనే గత వైభవం తిరిగి వస్తుందని మల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా ఏటా తిరుమల శ్రీవారిని దర్శించుకుంటానని, గత ఏడాది యూనివర్సిటీలు కావాలని కోరుకోగా.. ప్రస్తుతం దేశంలోనే మూడు పెద్ద డీమ్డ్ యూనివర్సిటీలు నడిపిస్తున్నానని ఆయన తెలిపారు. తిరుమల దర్శనం అనంతర మల్లారెడ్డి చేసిన ఈ కామెంట్స్ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

కాగా, చామకూర మల్లారెడ్డి టీడీపీ ద్వారానే రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో మల్కాజిగిరి నుంచి టీడీపీ ఎంపీగా విజయం సాధించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018 ఎన్నికల్లో మేడ్చల్ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించి కేసీఆర్ కేబినెట్‌లో మంత్రిగా కూడా పని చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి మేడ్చల్ నియోజకవర్గం నుంచే ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తన మాటలు, చేష్టలతో ఎప్పుడూ జోష్‌లో ఉండే మల్లారెడ్డి మరోసారి టీడీపీ, చంద్రబాబును పొడుగుతూ హాట్ కామెంట్స్ చేయటం ప్రాధాన్యత సంతరించుకుంది.



## పాఠశాలలో కాళోజీ జయంతి వేడుకలు

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో ప్రజాకవి రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజీ 100వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పాఠశాల కరెస్పాండెంట్ తోటకూరి పాండుకృష్ణ. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తోటకూరి స్వప్న, ఉపాధ్యాయురాళ్లు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
10.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## క్రీడల్లో మెరిసిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**వలిగొండ, విశాలభారతి:**
మండల స్థాయి అండర్-17, అండర్-14 క్రీడా పోటీలు వలికాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలకు మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి పలు విభాగాల్లో బహుమతులు సొంతం చేసుకున్నారు. అండర్-17 ఖోఖో బాలికలు %-% మొదటి బహుమతి, అండర్-17 ఖోఖో బాలురు %-% మొదటి బహుమతి, అండర్-17 వాలీబాల్ బాలికలు%-% మొదటి బహుమతి, అండర్-17 కబడ్డీ బాలురు %-% ద్వితీయ బహుమతి, అండర్-14 ఖోఖో బాలికలు %-% ద్వితీయ బహుమతి, అదేవిధంగా వ్యక్తిగత విభాగాల్లో విద్యార్థులు ప్రావీణ్యం చూపించారు. లోకేష్ %-% 100 మీటర్లు %ఆ% 200 మీటర్ల రన్నింగ్‌లో మొదటి బహుమతి, ఆర్. మైలు %-% 100 మీటర్ల రన్నింగ్‌లో ద్వితీయ బహుమతి. ఈ విజయాలపై మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రయి సున్నీస బేదం సంతోషం వ్యక్తం చేశారు. క్రీడా విభాగ ఫిజికల్ డైరెక్టర్ జీ. పొలయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



## వందరోజుల కార్యాచరణ ప్రణాళిక విజయోత్సవ సభ

**చౌటుప్పల, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని 100 రోజుల కార్యక్రమంలో భాగంగా విజయోత్సవ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బెస్ట్ వర్కర్ అవార్డు ను గుడ్డేటి పారిజాత,దుబ్బాక అంజయ్య, ఉబ్బు నరసింహ,ఎర్ర యాదయ్య లను,ఉత్తమ పారిశుధ్య కార్మికులకు సన్మాన పత్రాన్ని బహుకరిస్తూ శాలువాతో సన్మానించడం జరిగింది. తదనంతరం చౌటుప్పల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులుగా మీరు చేస్తున్న సేవలు చౌటుప్పల్ పట్టణానికి విలువ కట్టలేనివి అని, ఇదేవిధంగా కష్టపడి పని చేస్తూ స్వచ్ఛ సర్వేక్షన్ 2026 అవార్డును చౌటుప్పల్ కు తీసుకురావాలని కోరుకున్నారు. వందరోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికుడికి వందనాలుతెలియజేస్తూ,వందరోజుల విజయోత్సవ ప్రతిజ్ఞను వారితో చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్ ఆర్. అసిస్టెంట్ రఘుపతి,ఏ.ఓ రవీందర్,ఆర్ ఐ. దీప, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్,వార్డు అధికారులు,టీఎంసీ కవిత,మెప్మా బృందం,బిల్ కలెక్టర్లు,కార్యాలయ సిబ్బంది మొదలైన వారు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీకి చెందిన పలువురికి ఆరోగ్య సమస్యలతో హాస్పిటల్లో నందు వైద్యం చేయించుకున్న 22 మంది లబ్ధిదారులకు 9,27000 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా తొర్రూర్ క్యాంప్ ఆఫీస్ లో పంపిణీ చేయడం జరిగిందని. బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందాల రంగారెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ కిషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కె వెంకట్ రెడ్డి, ధన్పాల్ రెడ్డి, మూల కిరణ్, అంతటి ధనరాజ్, రాజు నాయక్, రాజ్యాం నాయక్ ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీకి పాలాభిషేకం

**కూకట్ పల్లి విశాలభారతి:**
ఫతేనగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీకి పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ సందర్భంగా కంచి మహేందర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం దేశ ప్రజలందరికీ ఎంతో మేలు చేస్తుంది అని సాధారణ కుటుంబాల జీవన వ్యయాన్ని తగ్గించడమే కాకుండా వ్యాపారులకు, రైతులకు కూడ ఊరటనిస్తుంది అని తెలియజేశారు. ప్రజల హితాన్ని కోరే ప్రధానమంత్రి మోడీ సేవలు ఎల్లప్పుడూ పేదలకు అనుకూలంగా ఉంటుందని తెలియజేసారు. దేశంలో పేదలు అనుభవిస్తున్న ఆర్థిక బాధలను చూసి కేంద్రం భారీ స్థాయిలో జిఎస్టి తగ్గుదల చేయడం తో సామాన్యులకు భారీ స్థాయిలో మేలు జరగడంతో ఫతేనగర్ డివిజన్ బిజెపి శ్రేణులు భారీ సంఖ్యలో చేరుకొని మోడీకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి, కూకట్ పల్లి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ జిఎస్టి 28 శాతం 12 శాతం స్లాబులతో ఉండడంతో ముఖ్యంగా పేద ప్రజలుపై పడుతున్న అర్థిక భారం పడుతున్న విషయాన్ని గ్రహించి 5శాతం చేయడంతో పేద ప్రజలపై భారీగా భారం తగినట్లు అయింది. దీనితో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ బిజెపి నాయకులు రఘు యాదవ్, సతీష్ గౌడ్, బానిష్, రఘు, శివ, ఉషారాణి, మహాలక్ష్మి, అశోక్, వినీత్ యాదవ్, బత్తి రమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నంలో విఘ్నేశ్వరుడి లడ్డూ రూ.8.50 లక్షలు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని జేఆర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూలు రికార్డు ధర పలికాయి. లడ్డూ కోసం భక్తులు పోటీపడ్డారు. పెద్దలడ్డూ రూ. 8.50 లక్షల కు ఆదిభట్ల కు చెందిన పల్లె గోపాల్ గౌడ్ , చిన్న లడ్డూ ఆకుల మహేశ్ రూ. 3లక్షలకు దక్కించుకున్నారు. ఇబ్రహీంపట్నం చరిత్రలో ఇదే రికార్డు ధరని నిర్వాహకులు చెబుతున్నారు. రామాయణం, భగవద్గీతపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు సైకిళ్లు, ముగ్గుల పోటీలో గెలిచిన మహిళలకు పట్టుచీరలు అందించారు. కార్యక్రమంలో జేఆర్ ఫ్రెండ్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కళ్లెం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని అయ్యప్ప కాలని, గాంధీ బొమ్మ వీధి లో ప్రారంభమైన నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వీలైనంత త్వరగా సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో డి ఇ దామోదర్, ఏ ఇ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, బీజేపీ నాయకులు బండారి శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్ బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్ల యువకుడు అదృశ్యం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



సూర్య పేట్ జిల్లా తేకు మట్ల మండలంలోని యెం డ్లపల్లి గ్రామానికి చెందిన ఒక కుటుంబంలో విషాదం నెలకొంది. ఇంటి నుండి బయటకు వెళ్లిన 18 ఏళ్ల యువకుడు అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నాగోల్‌లోని కృషి నగర్ కాలనీ, రోడ్ నం.5లో నివసిస్తున్న చుంచు సంతోష్ (41) రైల్వే స్వీపర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉండగా, వారిలో చిన్న కుమారుడు చుంచు శివ బాలాజీ (18) తేది: 08.09.2025న మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి బయలుదేరాడు. ఆ తర్వాత తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురి అయ్యారు. తండ్రి సంతోష్ తన కుమారుడినికి పలుమార్లు ఫోన్ (63054 94042) ద్వారా సంప్రదించడానికి ప్ర య ఓత్నించినా, మొబైల్ స్విచ్ ఆఫ్ అని వస్తుండడం తో. అనంతరం స్నేహితులు, బంధువుల వద్ద విచా ర ఓణ జరిపినప్పటికీ ఎలాంటి సమాచారం దొరక పోవడంతో నోగోల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. మిస్సింగ్ యువకుడి వివరా లు: చుంచు శివ బాలా ఓజీ వయస్సు 18 సంవత్సరా లు కలిగి ఉన్నాడు అని ఎత్తు: 5.3 అడుగులు అదృశ్యమైనప్పుడు వేసుకున్న దుస్తులు: తెలుపు టీ-షర్ట్, పసుపు రంగు నైట్ పాంట్ ప్రస్తుతం మానసి ఒక ఒత్తిడితో ఉన్నాడని కుటుంబ సభ్యులు తెలిపా ఓరు. 09.09.2025న మధ్యాహ్నం 1.00 గంటలకు ఫిర్యాదు స్వీకరించిన ఇన్స్పెక్టర్ మహ్మద్ మక్బూల్ జానీ కేసు నమోదు చేసి (సి ఆర్.నం. 655/2025 యు/హెచ్), దర్యాప్తు బాధ్యతలను సబ్ ఇన్స్పెక్టర్ పి. శివనాగ ప్రసాద్ కు అప్పగించారు.

## కేసీఆర్ అజెండానే
# మా అజెండా!

(మొదటి పేజీ తరువాయి)
వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కవిత తెలంగాణ ప్రజలను కదలించిన కవి కాళోజీ అని కొనియాడారు. పుట్టుక నీది, చావు నీది బతుకంతా తెలంగాణది అని ఆయన మనలో స్ఫూర్తి నింపారు అని కవిత గుర్తు చేశారు. కవికి మరణం ఉండదు. కాళోజీ గారు అనుసరించిన విలువలు, కవిత్వం ఇప్పటికీ ఆయనను గుర్తు చేసుకునేలా చేస్తాయి అని కవిత పేర్కొన్నారు. 'ఒక మహిళ అనుకుంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన వీర వనిత చాకలి ఐలమ్మ. అలాంటి వీరత్వం తెలంగాణ రక్తంలోనే ఉంది. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మనం ముందుకు కదలాలి.

'నిన్న మొన్నటి వరకు కాళేశ్వరం కూలిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నాడు. సోమవారం మాత్రం అదే ప్రాజెక్ట్‌లో భాగమైన మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు నీళ్లు తెచ్చే ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశారు. కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్‌కు నీళ్లు తెస్తే రూ.1500 కోట్లు మాత్రమే ఖర్చు అవుతాయి. 1500 కోట్లతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చవచ్చు.' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చెప్పుకొచ్చారు. కానీ మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తెస్తామంటూ రూ. 7500 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

మేఘా కృష్ణారెడ్డి మరిన్ని మేడలు కట్టేందుకు రేవంత్ సహకరిస్తున్నారు. రూ.1500 కోట్ల ప్రాజెక్ట్ ఎందుకు రూ.7,500 కోట్లకు చేరిందో చెప్పాలి. తెలంగాణ ప్రజల సొమ్ము రేవంత్ రెడ్డి ఇంటి సొమ్ము కాదు. ప్రాజెక్ట్ విలువ రూ. 7500 కోట్లకు ఎందుకు చేరిందో చెప్పే వరకు



ప్రశ్నిస్తాం.'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చెప్పుకొచ్చారు.

'తెలంగాణ జాగృతి ఉన్నత మైన లక్ష్యంతో ముందు అడుగు వేయాలని నిర్ణయించుకున్నాం. సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి విశ్రమించదు. సామాజిక తెలంగాణ కోసం లెఫ్ట్ టు రైట్ అందరినీ కలుస్తాం.'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చెప్పుకొచ్చారు. 'అన్ని వర్గాల వారి అభిప్రాయాలను తీసుకుంటాం. తెలంగాణ సమాజాన్ని మరింత పటిష్టం చేసే విధంగా కృషి చేస్తాం.

మూడో సారి గెలిస్తే కేసీఆర్ సామాజిక తెలంగాణ చేసే వారు. వారి అజెండాను మేము ముందుకు తీసుకెళ్తాం. అందరికీ అవకాశాలు ఉండే సమాజాన్ని నిర్మించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తాం. తెలంగాణ కోసం కేసీఆర్ ఎంచుకున్న మార్గాన్నేసామాజిక తెలంగాణ కోసం మేము ఎంచుకుంటాం.'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

## లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



**కూకట్ పల్లి, విశాలభారతి:**
సెప్టెంబర్ 13న నిర్వహించనున్న మెగా లోక్‌అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు పిలుపునిచ్చారు. ఈ నెల 8వ నుంచి 13వ తేదీ వరకు లోక్‌అదాలత్ నిర్వహించబడుతుందని అన్నారు. లోక్‌అదాలత్ తో విలువైన సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందన్న విషయాన్ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ రాజీయే రాజ మార్గమన్నారు.. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు సంభందిత పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరవే న్యాయం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు న్యాయశాఖ పని చేస్తుందన్నారు. అధిక సంఖ్యలో రాజీపడదగిన క్రిమినల్, సివిల్, బ్యాంకులకు సంబంధించి కేసులను లోక్‌అదాలత్‌లో ఇరు పార్టీల అంగీకారంతో వరిష్కరించుకోవాల'ని సూచించారు.

# లంబాడీల జోలికొస్తే ఊరుకోం

**తొర్రూరు, విశాలభారతి:**
లంబాడీల జోలికొస్తే ఊరుకోమని, లంబాడీల ఐక్యతను చాటుకునేందుకు వరంగల్ లో నిర్వహించిన లంబాడీ శాంతి ర్యాలీకి భారీ సంఖ్యలో తరలినట్లు లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్- జేఏసి) ఉమ్మడి జిల్లా కో-కన్వీనర్ ధరావత్ కిషన్ నాయక్,నియోజకవర్గ కన్వీనర్ ధరావత్ జై సింగ్ నాయక్ లు అన్నారు. వరంగల్ లో నిర్వహించిన లంబాడీల శాంతి ర్యాలీకి మంగళవారం తోరూరులోని పాల కేంద్రం వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి గిరిజన నాయకులు, వైద్యులు, యువకులు మహిళలు తరలి వెళ్లారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీలను గిరిజన తెగ నుండి తీసివేయాలని కొంత మంది కోయ,గోండు నాయకులు కుట్ర చేస్తున్నారని, అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పేందుకు వరంగల్ లో నిర్వహించిన శాంతి ర్యాలీకి లంబాడీలు భారీ సంఖ్యలో తరలి లంబాడీల సత్తా చూపించామని, లంబాడీల జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు.



◆ లంబాడి శాంతి ర్యాలికి తరలిన గిరిజన నాయకులు

ఈ కార్యక్రమంలో లంబాడ వైద్యులు డాక్టర్ నరసింహ,డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ అనిల్ నాయక్, డాక్టర్ సునీల్ నాయక్, డాక్టర్ సురేష్ నాయక్,గిరిజన సామాజికవేత్త సాయి కృష్ణ,గిరిజన నాయకులు కాలు నాయక్,ధరావత్ సోమన్న,స్వామి నాయక్, యాదగిరి నాయక్,సురేష్ నాయక్, జె.రమేష్ నాయక్, టీకు నాయక్, డివో శంకర్, బాలు నాయక్,జి.రమేష్ నాయక్,డి.శంకర్ నాయక్, జి.శంకర్ నాయక్, ధరావత్ నాగేశ్వర్,భోజు నాయక్, దేవుడు, జగన్, బాబురావు,యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్.దిలీప్ రావు



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి :**
సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్.దిలీప్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, ఎన్.దిలీప్ రావు కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దిలీప్ రావ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల,వేముల పుష్పలత, రాష్ట్ర కార్యదర్శి గండు వెంకటేశ్వర్లు,రాష్ట్ర సంయుక్త నీలం వెంకట మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, అరుణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ స్వర్ణోత్సవాలు

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హై స్కూల్ లో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల శాఖ సర్వసభ్య సమావేశాన్ని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణోత్సవాల గోడ పత్రికను సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తో కలిని ఆవిష్కరించారు. అక్టోబర్ 10 నుంచి 13 వరకు ఎల్బీ స్టేడియంలో బాపు బాట,గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి వెల్లడించారు. మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు.. స్వదేశీ మేళా ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటి స్వదేశీ మొక్కల పెంపకం,ఖాదీ,చేనేత వస్త్ర ప్రదర్శన, గాంధీజీ ఆచార్య వినోబాభావే సాహిత్యం పుస్తక,చిత్రాల ప్రదర్శన ఎద్దు గానుగ ప్రదర్శన యోగా,మల్కంబ్ ఆటలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డిని, కేంద్ర రాష్ట్ర మంత్రులను గాందేవాదులను పర్యావరణవేత్తలను ఆహ్వానించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలు అంశాలు చర్చించి అక్టోబర్లో, ఎల్బీ స్టేడియం నందు జరిగే స్వర్ణోత్సవాలను విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించి,ప్రజలంతా ఈ మహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని,గాంధీ తత్వాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి నిర్వహించే కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే వి బి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి యానాల



ప్రభాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి, కోశాధికారి డాక్టర్ ఉజ్జిని మంజుల, పోలోజు శ్రీలత, ఉపాధ్యక్షురాలు బొబ్బిలి సంధ్య,వనం మమత, ఎం నీరజ,ఝాన్సీ రాణి,పోలోజు జయశ్రీ, అండాలు,సువర్ణ లక్ష్మి, రమ, అనుష, రాధిక తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం
10.09.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com





# నేటి విద్యార్థులే రేపటి పౌరులు

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండలం చిన్న కొండూరు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో జై భారత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు దేశం కోసం పోరాడి అమరులు అయిన స్వాతంత్ర సమర యోధుల చిత్ర పటాలు గీసే పోటీలు మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీలో గెలిచిన 1వ, 2వ, 3వ. బహుమతులు ప్రతి తరగతి విద్యార్థులకు ఇచ్చారు. ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ తల్లీ తండ్రులు ఎంతో ఆశతో తమ పిల్లల భవిష్యత్ కోసం ఎంతో కష్టపడుతూ పిల్లల చదువులకోసం కష్ట పడుతున్నారు. అని జై భారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గోలి ప్రభాకర్ అన్నారు. విద్యార్థిని విద్యార్థులు చిత్తశుద్ధితో ముందు చూపుతో ఉన్నతమైన ఆశయంతో బాగా చదువుకుని ప్రయోజకులు అయినప్పుడే కన్న తల్లీ దండ్రులకు సంతోషం అని అన్నారు. జై భారత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థిని విద్యార్థులకు చదువుకోవడానికి సహాయపడుతుంది అని చెప్పారు. మంచి పరిజ్ఞానం మంచి ప్రతిభ కలిగిన విద్యార్థులను గుర్తించి సహాయం చేస్తామని, నేటి విద్యార్థులే, రేపటి పౌరులు అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొల్లి రవికుమార్ మరియు క్రాంతికుమార్, స్వప్న గౌసియా, మమత, స్వరూప, లింగస్వామి, లలిత, శైలజ, రజిత పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు రాము ఉపాధ్యాయ ఉపాధ్యాయనులు తదితరులు పాల్గొన్నారు.



# హిందువులకు క్షమాపణ చెప్పాలి

**మునుగోడు, విశాలభారతి:**
భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెంబళ్ళ జానయ్య ఆధ్వర్యంలో మంగళవారం రోజున బిజెపి మండల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. మొన్న వినాయకుల నిమజ్జనం రోజున రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాలో వినాయక విగ్రహ మండపం దగ్గర పూజలో పాల్గొని ముస్లింలను & క్రైస్తవులను పొగుడుతు వారు ఈ వినాయక మండపాలలో పూజలు చేస్తున్నట్టు వారి నుంచి హిందువులను అవమానపరిచిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్షమాపణ చెప్పాలని లేదా చర్చిలలో మసీదులలో పాల్గొని హిందువుల పూజల గురించి వారికి వర్ణించాలని లేనిచో హిందువులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ కి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద కంప్లీట్ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో. రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కర్నాటి లింగయ్య, సీనియర్ నాయకులు నీరుడు రాజారామ్, మండల ప్రధాన కార్యదర్శి, పందుల యాదయ్య మండల ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్, కొత్త శంకర్, చొల్లేటి బ్రహ్మచారి, మండల కార్యదర్శి దం విష్ణు, సీనియర్ నాయకులు నాతి నరసింహ, BJYM మండల ప్రధాన కార్యదర్శి స్వామి ఓడిగా, OBC మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రమేష్, మండల నాయకులు పెరమళ్ళ శ్రీరామ్, పోలె వెంకటేశ్వర్లు, SC మోర్చ మండల నాయకులు బొజ్జ రాములు, బోయపల్లి రవి, పిట్టల రాములు, తదితరులు, పాల్గొన్నారు.

# దసరా శరన్నవరాత్రి ఆహ్వాన పత్రికను ఆవిష్కరణ

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



హయత్ నగర్ పాత గ్రామం లో ఉన్నటువంటి శ్రీ చక్ర సహిత మహమయి రాజరాజేశ్వరి దేవి ఆలయం వద్ద ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను స్థానిక హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీ చక్ర సహిత మహమయి రాజరాజేశ్వరి దేవి ఆలయం వద్ద దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈ ఆలయమునకు దాదాపు 400సం" చరిత్ర ఉన్నదని ఈ సంవత్సరం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు 22-09-2025 సోమవారం రోజున ప్రారంభమై 02-10-2025 గురువారం వరకు జరగనున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆగమయ్య యాదవ్, బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, ఆలయ అర్చకులు విశ్వేశ్వరయ్య, బిజెపి నాయకులు బొడ్డుపల్లి జనార్ధన్, ఎర్ర శ్రీకాంత్, సూర్యా నాయక్ ఆలయ కమిటీ సభ్యులు రాములు తదితరులు పాల్గొన్నారు.



# రామోజీ ఫిలిం సిటీ వద్ద గంజాయి పట్టి వేత

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
ఒరిస్సా రాష్ట్రం నుండి హైదరాబాద్ కు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల వద్ద 21.33 కిలోల పొడి గంజాయిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ రంగారెడ్డి జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నా ఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ధనువంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ రంగారెడ్డి జిల్లా పోలీసులు మంగళవారం రామోజీ ఫిలిం సిటీ రోడ్డు ప్రాంతంలో రూట్ వాచింగ్ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఒక బస్సు రావడంతో బస్సులో తనిఖీలను నిర్వహించారు, ఈ క్రమంలో జైపూర్ రాష్ట్రానికి చెందిన కుష్బూ నాయక్ అనే వ్యక్తి వద్ద 21.33 కిలోల పొడి గంజాయిని ఒరిస్సా నుండి హైదరాబాద్ కు డెలివరీ చేయడానికి గోరఖ్ పూర్ కు చెందిన బీరేన్ నాయక్ తండ్రి బాబులాల్ నాయక్ కోరాపుట్ కు చెందిన రాజేంద్ర చెట్టి తండ్రి తిపాన్ చేట్టి లను పంపినట్లు , ఈ ఇద్దరు వ్యక్తుల వద్ద సూట్ కేసులో 21.33 కిలోల పొడి గంజాయి దొరికినట్లు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు తెలిపారు, గంజాయి డెలివరీ వివరాల ప్రధాన నిందితుడైన కుష్బూ నాయక్ వీరికి ఇంకా తెలియపరచలేదు గంజాయి తరలిస్తున్న ఇద్దరితో ప్రధాన నిందితుడు ఫోన్ లో పర్యవేక్షిస్తున్నడు అని పోలీసుల పంచనామా నిర్వహించి గంజాయితో పట్టుబడిన ఇద్దరిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు వీరి నుండి స్వాధీనం చేసుకున్న 21.33 కిలోల గంజాయి కేసు వివరాలను తదుపరి దర్యాప్తు కోసం హయత్ నగర్ పోలీసులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.

# పూలమాల వేసి నివాళులర్పించిన నల్ల శ్రీరామ్

**దేవరుప్పుల విశాలభారతి:**



పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామానికి చెందిన భాషిపాక సోమయ్య ఎలిజిస (59)నిన్న సాయంత్రం అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి భౌతికదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్. వారి వెంట మండల నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా సభ్యులు, గ్రామస్తులున్నారు.

# అనిల్ కుమార్ యాదవ్‌కి జన్మదిన శుభాకాంక్షలు: ఉప్పల

**ఎల్బీనగర్ విశాలభారతి:**



రాజ్యసభ సభ్యులు మందడి అనిల్ కుమార్ యాదవ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల పోరాటం సాగిస్తూ, నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నాను అని ఆయన అన్నారు.

## ఏసీబీకి పట్టుబడిన నార్సింగి టిపిఓ

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
నార్సింగి టౌన్ ప్లానింగ్ అధికారి ఏసీబీ అధికారులకు పట్టుబడింది. ఓ ప్లాటు ఎల్ఆర్ఎస్ క్లియరెన్స్ విషయంలో యజమాని నుంచి నాలుగు లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు నార్సింగ్ లోని మున్సిపల్ కార్యాలయంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ హైదరాబాద్ రేంజ్ డీఎస్పీ గంగసాని శ్రీధర్ కేసు వివరాలు వెల్లడించారు. మంచిరేవులలో సుమారు 1000 గజాల ప్లాటుకు సంబంధించి యజమాని వినోద్ అనే వ్యక్తి గతంలో 1000 రూపాయలు టోకెన్ గా చెల్లించాడు. ఆయనకు 25% రిబేటు వచ్చింది. గత డబ్బులు చెల్లించేందుకు ఆయన నార్సింగ్ ఈ టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారికను సంప్రదించగా 5 లక్షల రూపాయలు డిమాండ్ చేసింది. చివరకు నాలుగున్నర లక్షలు ఇచ్చేందుకు వినోద్ అంగీకరించాడు. ఆయన మంగళవారం నాలుగు లక్షల రూపాయలు కార్యాలయంలో మణిహారకకు ఇస్తుండగా ఏసీబీ అధికారులు అక్కడే రెక్కీ నిర్వహించి ఆమెను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

**మునుగోడు, విశాలభారతి:**
భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహోత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 10 చాకలి ఐలమ్మ వర్ధంతి నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ,పాలడుగు నాగర్జున, సిహెచ్ లక్ష్మీనారాయణ లు ప్రజలకు పిలుపునిచ్చారు.
మంగళవారం సిపిఎం మునుగోడు నియోజకవర్గ స్థాయి స్టడీ సర్కిల్ నాంపల్లి చంద్రమౌళి అధ్యక్షతన స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించగా , ఈ సందర్భంగా హాజరైన వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలనలో జరుగుతున్న దోపిడీ పీడన వెట్టిచాకిరికి దొరల జమీందారులు ,జాగిర్దారులకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో కమ్యూనిస్టు యోధాను యోధులు అనేక త్యాగాలు చేసి ప్రజలకు అండగా నిలబడ్డారని అన్నారు. ఈనెల పది నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను పల్లె పల్లెల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం,మునుగోడు , మర్రిగూడ చండూర్ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , ఏర్పుల యాదయ్య, జెరిపోతుల ధనంజయ్ , మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్ , వరికుప్పల ముత్యాలు , పగడాల కాంతయ్య , ముత్తిలింగం , కర్నాటి వెంకటేశం , కర్నాటి సుధాకర్ , వల్లూరి శ్రీశైలం, అచ్చిని శ్రీను , మాలిగా శివ , పర్సనగోని యాదగిరి , రామలింగ చారి , కొత్తపెల్లి నరసింహ , యాట గణేష్ తదితరులున్నారు .



- సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి
- సాయుధ పోరాటంకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే
- ఈనెల పది నుండి 17 వరకు పల్లె పల్లెల్లో ఘనంగా నిర్వహించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున

# లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై సమీక్ష



**దేవరుప్పుల విశాలభారతి:**
మండలం,కడవెండి గ్రామంలోని వానకొండయ్య శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయాన్ని పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సందర్శించారు. ఆలయ దర్శనం అనంతరం మండల అధికారులు,ఎండోమెంట్స్ శాఖ అధికారులతో కలిసి ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం 1 కోటి రు"లో నిధులు మం జూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నిధులతో ఆలయ ప్రాంగణం మొత్తం పునరుద్ధరణ చేయడమే కాకుండా కళ్యాణమండపం, స్నానపు గదు ఓలు, అన్నదాన సత్రం,భక్తుల కోసం తాగు నీటి సదుపాయాలు,పార్కింగ్ స్థలాలు వంటి వసతులను కల్పించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకని,ప్రతిరోజూ వందలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్నారని,అందువల్ల ఆలయ అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా తక్షణమే ప్రారంభించాలని, నాణ్యతతో కూడిన సదుపాయాలు ఏర్పడితే భక్తులకు మరింత సౌకర్యం కలుగుతుందని అధికారులను ఆదేశించారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఆడెపు ఆండాలు,ఎంపిడిఓ తాటి సురేష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన క్రీడా పోటీలు



**విశాలభారతి:**
వలికాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అండర్-17, అండర్-14 పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. క్రీడలకు మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి పలు విభాగాల్లో బహుమతులు సొంతం చేసుకున్నారు. అండర్-17 ఖోఖో బాలికలు - మొదటి బహుమతి, అండర్-17 ఖోఖో బాలురు - మొదటి బహుమతి, అండర్-17 వాలీబాల్ బాలికలు - మొదటి బహుమతి, అండర్-17 కబడ్డీ బాలురు- ద్వితీయ బహుమతి, అండర్-14 ఖోఖో బాలికలు - ద్వితీయ బహుమతి సొంతం చేసుకున్నారు. అదేవిధంగా వ్యక్తిగత విభాగాల్లో విద్యార్థులు ప్రావీణ్యం చూపించారు. లోకేష్ - 100 మీటర్లు మరియు 200 మీటర్ల రన్నింగ్‌లో మొదటి బహుమతి అందుకోగా, ఆర్. మైలు - 100 మీటర్ల రన్నింగ్‌లో ద్వితీయ బహుమతి సాధించాడు. ఈ విజయాలపై మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రయి సున్నీస బేదం సంతోషం వ్యక్తం చేశారు. క్రీడా విభాగ ఫిజికల్ డైరెక్టర్ జీ. పొలయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# విప్లవ సంస్థల ఐక్యత ఉద్యమం మరింత బలపడటానికే

**మహబూబాబాద్, విశాలభారతి:**
సిపిఐ (మార్క్సిస్టు-లెనినిస్టు) న్యూ డెమోక్రసీ, సిపిఐ (మార్క్సిస్టు -లెనినిస్టు) న్యూ డెమోక్రటిక్ రివల్యూషనరీ (ఎన్‌డిఆర్) పార్టీల విలీన చర్చలు 2025 ఆగస్టు 29, సెప్టెంబర్ 7, 8 తేదీలలో రెండు పార్టీల మధ్యన ఐక్యత చర్చలు జరిగాయి. ఈ చర్చలలో రెండు పార్టీల రాష్ట్ర స్థాయి ప్రతినిధులు పాల్గొని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, రూపొందించిన గోదావరి లోయ ప్రతిఘటనా పోరాట పంథా విషయంలో రెండు సంస్థల అవగాహన, ఆలోచనలు ఒకే విధంగా ఉన్నాయి. జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై రెండు సంస్థలు కూడా ఒకే అవగాహన, అంచనాతో ఉన్నాయి. కార్యక్రమం, పంథా, నిబంధనావళి కూడా రెండు సంస్థలు ఏకాభిప్రాయంతో ఆమోదించాయి, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ప్రతిఘటనా పోరాట పంథాను ఎత్తిపడదాం. దేశంలో కొనసాగుతున్న బ్రహ్మనీయ హిందుత్వ పార్లమెంటరీ ఫాసిజాన్ని వ్యతిరేకించే విషయంలో కూడా రెండు సంస్థలు ఒకే అవగాహన, అంచనాతో పని చేస్తున్నాయి. పీడిత, తాడిత ప్రజల విముక్తి కోసం పని చేస్తున్న నిజమైన విప్లవకారుల ఐక్యత కోసం కృషి చేయాలనే ఆలోచనలతో రెండు విప్లవ సంస్థలు ఒకే వేదికగా, ఒక్కటే పార్టీగా సిపిఐ (మార్క్సిస్టు-లెనినిస్టు) న్యూ డెమోక్రసీ పార్టీగా కొనసాగాలని, రెండు విప్లవ సంస్థలు ఒక అవగాహనకు రావడం జరిగింది. బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కొంత మంది కార్పొరేట్ శక్తులకు (ఆదాని, అంబానీ లాంటి వారికి) దోచిపెట్టడం కోసం మధ్య భారతంలో ఆదివాసీలను, మావోయిస్టులను భూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో కాల్చి చంపుతున్నారు. ఇప్పటికే 600 మందికి పైగా కాల్చి చంపారు. ఆపరేషన్ కగార్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. సిపిఐ (మార్క్సిస్టు-లెనినిస్టు) న్యూ డెమోక్రసీ, సిపిఐ (మార్క్సిస్టు -లెనినిస్టు) న్యూ డెమోక్రటిక్ రివల్యూషనరీ (ఎన్‌డిఆర్) పార్టీలు విలీనం అయి ఇక నుండి సిపిఐ (మార్క్సిస్టు-లెనినిస్టు) న్యూ డెమోక్రసీ పార్టీగా ప్రజల కోసం పని చేయాలని రెండు విప్లవ సంస్థలు ఒక అంగీకారానికి రావడం జరిగింది. రెండు విప్లవ సంస్థలు సిపిఐ (మార్క్సిస్టు-లెనినిస్టు) న్యూ డెమోక్రసీ పార్టీగా కొనసాగాలని, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కామ్రేడ్ అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ అందించాలి

**తొర్రూరు, విశాలభారతి:**



ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ ను అందించాలని తొర్రూరు డిపో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి పంజాల వెంకన్న అన్నారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుట జి ఆర్ చంద్రయ్య అధ్యక్షతన విశ్రాంత ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఏళ్ల తరబడి ఆర్టీసీ సంస్థకు నిజాయితీగా సేవలు అందించామని, ఈపీఎఫ్ ఆధారంగా వచ్చే పెన్షన్ సరిపోక ఇబ్బందులు పడుతున్నామన్నారు.
సుప్రీంకోర్టు తీర్పు మేరకు విశ్రాంత ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ అందించాల్సి ఉన్న ఆర్టీసీ అధికారులు అమలు చేయడంలో జాప్యం చేస్తున్నారన్నారు. 2017 నుంచి రావాల్సిన ఆర్ పి ఎస్ ఏరియర్స్, లీవ్ ఇన్ కేస్ మెంట్ ఏరియర్స్, పే స్కేల్ డిఫరెంట్ ఏరియర్స్ వెంటనే అందించి విశ్రాంత ఉద్యోగులను ఆదుకోవాలన్నారు. విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత చికిత్సలు అందించాలని కోరారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చి ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులను ప్రభుత్వం ఆర్టీసీ సంస్థ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
మంగళవారం రోజు తేది.09.09.2025 ఉదయం 10.30 నిమిషాలకు తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, AMC D.చంద్రశేఖర్ రెడ్డి కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధికారులు మరియు సిబ్బంది అందరు కాళోజీ నారాయణ రావు గారి స్ఫూర్తిని స్మరించుకున్నారు ఇట్టి కార్యక్రమంలో Dy.EE G. యాదయ్య, RO K. శివకుమార్, A.EE V. రాజ్ కుమార్, JAO M. స్వతిగారు, I/c. S.I G. వెంకట్ రెడ్డి వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ల అసిస్టెంట్లు, వార్డు అధికారులు మరియు ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.